TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 03 శనివారం అక్టోబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 147 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ మంజీరా
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ మంజీరా
మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.
98496 38320

వివక్ష లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని

స్పష్టీకరణ...

గాంధీకి వ్యతిరేకంగా ఉన్న గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి: భట్టి విక్రమార్క

- గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి
- గాడ్సే భావజాలాన్ని ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపు
- గాంధీ ఆశయాల స్ఫూర్తితోనే తమ ప్రజా ప్రభుత్వం పాలన
- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు

గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత మహాత్మా గాంధీకి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, వివక్ష లేని సమాజ నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గాడ్సే భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వక్రీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన గాంధీజీ ఆశయాలు సదా స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గాంధీజీ చూపిన మార్గంలోనే తమ ప్రభుత్వం పయనిస్తోందని పేర్కొన్నారు.

గాంధీ జయంతి వేళ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై

బండి సంజయ్ ఫైర్

- గాంధీ ఆరాధించిన రాముడు ధనికుల దేవుడా అని కాంగ్రెస్‌ను నిలదీత
- గాంధీ ఆశయాలను ప్రధాని మోదీ నెరవేరుస్తున్నారని, నిజమైన వారసులు బీజేపీయేనని వ్యాఖ్య
- ఓటమి తర్వాత ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌పై ఘాటు విమర్శలు
- ఖైరతాబాద్ ఉపఎన్నికలో హిందూ ఓట్లను ఏకం చేసి బీజేపీని గెలిపిస్తామని ధీమా

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం గాంధీ జయంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జమ్మికుంటలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనం తరం ఆయన మీడియాతో మాట్లా డారు. గాంధీ వారసత్వం తమదేనని చెప్పు కునే నైతిక అర్హత ఆ పార్టీలకు లేదని ఆయన విమర్శించారు. శ్రీరాముడిని "ధని కుల దేవుడు"గా అభివర్ణించిన కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిత్యం 'రామ' నామాన్ని జపించిన గాంధీ ఆరాధించిన రాముడు, కేవలం ధనికులకే దేవుడా, లేక ప్రజలందరి దేవుడా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలను బండి సంజయ్ ప్రశ్నించారు. ...మిగతా 2 లో...

రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు:

మంత్రి కోమటిరెడ్డి హామీ

- ఇతర రాష్ట్రాల నుంచి 19,000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడి
- యాదాద్రి థర్మల్ ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో నడిపేందుకు ప్రయత్నాలు
- కరవు పరిస్థితులపై ప్రతిపక్షాలు ఆనందపడుతున్నాయని విమర్శ
- నల్గొండకు 5,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని హామీ

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు నిరంతరాయంగా సరఫరా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు. కరెంట్ కష్టాలు తలెత్తకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం, నల్గొండ లోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లా డారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్పటికీ, ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా ఇతర రాష్ట్రాల నుంచి 19,000 మెగా వాట్లకు పైగా విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గురువారం జరిగిన మంత్రివర్గ సమా వేశంలో సుమారు ఐదు గంటల పాటు విద్యుత్, కరవు పరిస్థితులపైనే కూలం కషంగా చర్చించినట్లు తెలిపారు. గతంలో తాను సబ్‌స్టేషన్లలోని లాగ్ బుక్‌లను తనిఖీ చేసినప్పుడు, కొందరు ఆపరేటర్లు విద్యుత్ సరఫ రాలో జరుగు తున్న వ్యత్యాసాలను అంగీకరించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో అందు బాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తు న్నామని మంత్రి తెలిపారు.

...మిగతా 2 లో...

గాంధీ బాటలో వికసిత భారత్..

బాపూజీ ఆశయాలపై

మోదీ కీలక సందేశం

- గాంధీజీకి ప్రధాని మోదీ నివాళులు
- బాపూజీ ఆశయాలు మెరుగైన సమాజ నిర్మాణానికి దిక్సూచి అని వ్యాఖ్య
- గాంధీ సిద్ధాంతాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్న మోదీ
- గాంధీ జయంతి రోజున ఖాదీ ఉత్పత్తులు కొనాలని పిలుపు
- లాల్ బహదూర్ శాస్త్రికీ నివాళులర్పించిన మోదీ

జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు ఎప్ప టికీ మానవాళికి మార్గదర్శకంగా నిలు స్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సత్యం, అహింస, నిరాడంబరత, స్వదేశీ భావనలతో కూడిన బాపూజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన బాటలో నడుస్తూ మెరుగైన సమాజంతో పాటు వికసిత భారత్ నిర్మాణం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మహాత్ముడికి నివా ళులర్పించిన మోదీ.. ఆయన సందేశాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికగా స్పందించిన ప్రధాని.. బాపూజీ శాశ్వత సందేశం మెరుగైన సమాజం, వికసిత భారత్ నిర్మాణానికి నిరంతరం దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించారు. ...మిగతా 2 లో...

సెంట్రలైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌తో

ఒప్పందాలు...

పాఠశాలల్లో అల్పాహార పథకం.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు...

- డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అల్పాహార పథకం ప్రారంభం
- నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో వంటశాలల కోసం ముందుకొచ్చిన ప్రైవేటు సంస్థలు
- నవంబర్ 30 కల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- ఆహార నాణ్యత పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అమలు చేయనున్న అల్పాహార పథకం ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారు. డిసెంబర్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించేందుకు వీలుగా నవంబర్ 30 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పథకంలో భాగంగా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాలు నేడు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అత్యాధునిక వంటశాలల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌కు మద్దతుగా జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు ముందుకొచ్చాయి. నాగర్‌కర్నూల్‌లో కిచెన్ ఏర్పాటుకు జున్నా సోలార్ సిస్టమ్స్ తరఫున సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును, వికారాబాద్‌లో కిచెన్ ఏర్పాటుకు చైన్ ల్యాబ్స్ ఇండియా తరఫున ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే ఆహారంలో కేలరీలను లెక్కించేందుకు ప్రత్యేక యాప్‌లను వినియోగించాలని సూచించారు. స్థానిక ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మెనూ ఉండాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం దీర్ఘకాలం కొనసాగేలా సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో పోషకాహారం విలువలను పెంచి, హాజరుశాతాన్ని మెరుగుపరచడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్రదాస్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్, కేటీఆర్ ఆస్తులపై విచారణ జరపాలి: ఎంపీ రఘునందన్ రావు డిమాండ్

- రేవంత్, కేటీఆర్ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు రఘునందన్ డిమాండ్
- సోమవారం లోగా లేఖ రాయాలని, లేదంటే తానే రాస్తానని వెల్లడి
- తన ఆస్తిపైనా విచారణకు సిద్ధమని ప్రకటించిన బీజేపీ ఎంపీ

తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల విచారణ సవాళ్లు మరింత ముదురుతున్నాయి.

ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపునకు మోదీ దగ్గర చాలా

మంచి ఆలోచనలు ఉన్నాయి..

- ప్రతి భేటీలో అంశాన్ని ప్రస్తావిస్తున్నారని వెల్లడి
- ఉక్రెయిన్ యుద్ధం విషయంలో మోదీ వైఖరి తటస్థమన్న పుతిన్

- యుద్ధం ముగించాలని మోదీ సూచిస్తున్నారన్న పుతిన్
- చర్చలు, దౌత్యానికే మోదీ ప్రాధాన్య మిస్తున్నారని వ్యాఖ్య

ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న ప్రయత్నాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసలు కురిపించారు. మోదీకి పరస్పర అంగీకారంతో సమస్య పరిష్కరించేలా చాలా మంచి ఆలోచనలు ఉన్నాయని చెప్పారు. భారత్, రష్యా మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నప్పటికీ.. ఉక్రెయిన్ వివాదానికి ముగింపు పలకాలని మోదీ ప్రతిసారి తనతో ప్రస్తావిస్తారని పుతిన్ తెలిపారు. మాస్కోలో గురువారం జరిగిన వాల్డాయ్ డిస్కషన్ క్లబ్ సమావేశంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వివాదాన్ని ముగించే అంశాన్ని మోదీ ప్రతి సమావేశంలోనూ లేవనెత్తుతారని చెప్పారు. శాంతియుత పరిష్కారం కోసం మోదీకి ఆసక్తి ఉందని, సమస్యకు ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనేందుకు ఆయన మంచి సూచనలు ఇస్తున్నారని పుతిన్ పేర్కొన్నారు. ...మిగతా 2 లో...

బీజేపీలో చేరిన సీరియల్ నటులు.. ఆహ్వానించిన రాంచందర్ రావు

- బీజేపీలో చేరిన స్వర్ణలత తదితర నటులు
- సామాన్యులను కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్టించుకోవడం లేదని రాంచందర్ రావు విమర్శ
- రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని వ్యాఖ్య

తెలంగాణ లో బీజేపీలో పలువురు టెలివిజన్ సీరియల్ కళాకారులు చేరారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో టీవీ నటి వేములపల్లి స్వర్ణలతతో పాటు మరికొందరు సీరియల్ నటులు కాషాయ కండువా కప్పుకున్నారు.

...మిగతా 2 లో...

బీజేపీలో చేరిన సీరియల్ నటులు..
ఆహ్వానించిన రాంచందర్ రావు

మొదటిపేజీ తరువాయి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆ రెండు పార్టీలు ఒకరిపై ఒకరు అక్రమ సంపాదన ఆరోపణలు చేసుకోవడంలోనే మునిగిపోయాయని, సామాన్యుడు ఏం సంపాదించాడని ఎప్పుడైనా పట్టించుకున్నాయా అని ప్రశ్నించారు. వంద రోజుల్లో బీఆర్ఎస్ అవినీతిని బయటపెడతామని చెప్పిన కాంగ్రెస్, వెయ్యి రోజులు గడిచినా ఒక్కరినీ జైలుకు పంపలేకపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయని రాంచందర్ రావు ఆరోపించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రీమియం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని, తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులను అరెస్ట్ చేయించిందని మండిపడ్డారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఖరితో ప్రజలు విసిగిపోయారని, రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వినోద రంగంలోని ప్రముఖులను చేర్చుకోవడం ద్వారా పార్టీ బలోపేతానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ చేరికలు జరిగాయి.

సత్యం, అహింస, శాంతికి ప్రతిరూపం గాంధీజీ

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డి రఘురామ్ నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబర్ 2 (తెలంగాణ మంజీరా)

సత్యం, అహింస, శాంతి సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డి రఘురామ్ నాయుడు తెలిపారు. గాంధీజీ ఆశయాలు నేటి తరానికి సైతం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మహాత్మాగాంధీ జయంతి వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి అనే మూడు సిద్ధాంతాలతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత గాంధీజీదేనని కొనియాడారు. అహింసా మార్గంలో ఆయన సాగించిన ఉద్యమం భారత స్వాతంత్ర్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని ప్రశంసించారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ఆయన నాయకత్వం, ప్రజల్లో నింపిన స్ఫూర్తి తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, ఐక్యత, సత్యనిష్ఠలను

పెంపొందించేందుకు గాంధీజీ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. స్వాతంత్ర్య భారత నిర్మాణంలో మహాత్మాగాంధీ పాత్ర చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని వివరించారు.. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం: గాంధీ జయంతి వేడుకల్లో బాపూజీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ.. విజేతలకు బహుమతులు ప్రదానం!

అహింసా మార్గమే మానవాళికి శ్రీరామరక్ష: బాపూజీ స్కూల్ చైర్మన్ టి. దుర్గారావు

జంగారెడ్డిగూడెం (దేవులపల్లి), అక్టోబర్ 2:(తెలంగాణ మంజీరా)

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లి గ్రామంలోని ప్రతిష్టాత్మక బాపూజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వైభవంగా జెండా వందన కార్యక్రమం చేపట్టారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని విద్యార్థుల కోసం ప్రత్యేకంగా డ్రాయింగ్ (చిత్రలేఖనం) మరియు ఎస్సే రైటింగ్ (వ్యాసరచన) పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుంటూ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బాపూజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మన్ టి. దుర్గారావు ఆధ్వర్యంలో ఘనంగా అభినందించి, వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ టి. దుర్గారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... "మహాత్మా గాంధీ కేవలం ఒక వ్యక్తి కాదు, అదొక శక్తి. సత్యం, అహింస అనే రెండు ఆయుధాలతో యావత్ ప్రపంచాన్ని శాసించిన మహనీయుడు ఆయన. నేటి బాలలందరూ గాంధీజీ జీవిత విశేషాలను, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి. కేవలం పాఠశాల విద్యతోనే ఆగిపోకుండా, నైతిక విలువలను, దేశభక్తిని పెంపొందించుకోవాలి. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికే ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయి. పోటీల్లో గెలుపొందిన వారే కాకుండా, పాల్గొన్న ప్రతి విద్యార్థి అభినందనీయుడే" అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

టీ నర్సాపురంలో గుట్టుచప్పుడుగా గదిలోనే నిర్వహించిన గ్రామసభ - కూర్చునే సౌకర్యం కూడా కల్పించని గ్రామ పంచాయతీ కార్యదర్శి జక్కంశెట్టి సుబ్రహ్మణ్యం పై ప్రజల ఆగ్రహం

టి. నర్సాపురం మండలం అక్టోబర్ 02(తెలంగాణ మంజీరా)

ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామసభ అనేది గ్రామ ప్రగతికి, స్థానిక సమస్యల పరిష్కారానికి, ప్రజల భాగస్వామ్యానికి అత్యంత కీలకమైన వేదిక. కానీ, అటువంటి పవిత్రమైన ప్రక్రియను టీ నర్సాపురంలో గ్రామ సభను పూర్తిగా అపహాస్యంపాలు చేశారు. టి. నర్సాపురం మండలం గ్రామపంచాయతీ కార్యదర్శి జక్కంశెట్టి సుబ్రహ్మణ్యం వ్యవహరించిన తీరుపై స్థానిక ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఎవరికీ ఎలాంటి సరైన ముందస్తు సమాచారం ఇవ్వకుండా, అత్యంత గోప్యంగా, ఎవరికీ తెలియకుండా గదిలోనే గ్రామసభను తూతూమంత్రంగా ముగించడంపై సర్వత్రా విమర్శల వెల్లువ కురుస్తోంది. నిబంధనల ప్రకారం గ్రామసభ అంటే గ్రామ ప్రజలందరి సమక్షంలో, బహిరంగ ప్రదేశంలో, అందరికీ తెలిసేలా పారదర్శకంగా నిర్వహించాలి. కానీ, కార్యదర్శి జక్కంశెట్టి సుబ్రహ్మణ్యం మాత్రం దీనికి పూర్తిగా విరుద్ధంగా వ్యవహరించారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ, ఎవరికీ అనుమానం రాకుండా గుట్టుచప్పుడు కాకుండా ఒక చిన్న గదిలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ సభ ముగించారని గ్రామస్తులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఈ సమావేశం గురించి తెలుసుకొని, గ్రామంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్దామని ఎంతో ఆశతో తరలివచ్చిన ప్రజా ప్రతినిధులకు, గ్రామస్తులకు కనీసం కూర్చునేందుకు కుర్చీలు లేదా కనీస వసతులు కూడా కల్పించకపోవడం గదిలో నిలబెట్టి ఉద్దేశపూర్వకంగానే సభను హడావుడిగా ముగించారని ప్రజలు అనుకుంటున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లికార్జునరావు (బాజ్జి)

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబర్ 2 (తెలంగాణ మంజీరా)

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జున రావు (బాజ్జి) తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన అధ్యక్షతన 'గ్రీవెన్స్-- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వలవల మల్లికార్జునరావు (బాజ్జి) మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని, ఆయన ఆదేశాలకు అనుగుణంగా నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా నిలుస్తుందని బాజ్జి అన్నారు. ప్రజలకు, కార్యకర్తలకు మధ్య వారధిగా పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తున్నామని వివరించారు. అనంతరం పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామానికి చెందిన మాముడూరి బేబీ కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును, పరిమెళ్ల గ్రామానికి చెందిన మాచ్చ వెంకటరత్నంకు రూ.1,06,995 విలువైన ఎల్ఓసీని అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతుల అన్నవరం, కిలపర్తి వెంకట్రావు, గురుజు సూరిబాబు, పద్మనాభుని మురళి, ముప్పిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంచి ఆలోచనలు ఉన్నాయి..

మొదటిపేజీ తరువాయి

ఉక్రెయిన్ విషయంలో మోదీ తటస్థ వైఖరిని కొనసాగిస్తున్నారని పుతిన్ అన్నారు. అదే సమయంలో యుద్ధానికి ముగింపు రావాలన్న ఆసక్తిని స్పష్టంగా వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ విషయంలో మోదీ చేస్తున్న ప్రయత్నాలకు రష్యా కృతజ్ఞతలు చెబుతోందని పేర్కొన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా మోదీ, పుతిన్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇద్దరు నేతలు చర్చించారు. ఘర్షణలకు పరిష్కారం చూపేందుకు చర్చలు, దౌత్య మార్గమే ముందుకు వెళ్లే దారి అని మోదీ మరోసారి స్పష్టం చేశారు. శాంతి ప్రయత్నాలకు భారత్ సహకరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 2022 ఫిబ్రవరిలో ప్రారంభమైంది. అప్పటి నుంచి మోదీ పలుమార్లు యుద్ధానికి ముగింపు పలకాలని, చర్చలు, దౌత్యం ద్వారా సమస్యను పరిష్కరించాలని పిలుపునిచ్చారు.

గాంధీ బాటలో వికసిత భారత్.. బాపూజీ ఆశయాలపై
మోదీ కీలక సందేశం

మొదటిపేజీ తరువాయి

గాంధీజీ జీవితం సత్యం, అహింస, కరుణ, సేవలకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి కాలంలోనూ మానవాళికి ఆయన జీవితం మార్గం చూపుతుందని అన్నారు. వీడియో సందేశంలోనూ గాంధీజీ గొప్పతనాన్ని మోదీ వివరించారు. అక్టోబరు 2 ప్రాధాన్యం దేశంలోని ప్రతి చిన్నారికీ తెలుసని అన్నారు. అధికారానికి దూరంగా ఉన్నప్పటికీ కోట్లాది మంది ప్రజల హృదయాల్లో గాంధీజీ ఇప్పటికీ నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన సిద్ధాంతాల ప్రభావం మానవాళిపై ఉన్నంతకాలం ఆ ఆశయాలు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలిపారు. గాంధీజీ స్వదేశీ భావనకు ఎంతో ప్రాధాన్యమిచ్చారని, ఖాదీ దానికి ప్రధాన చిహ్నమని ప్రధాని గుర్తుచేశారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. స్వదేశీ వస్తువులను గర్వంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. లాల్ బహదూర్ శాస్త్రికీ నివాళులు..దేశ రెండో ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన్ను కూడా ప్రధాని మోదీ స్మరించుకున్నారు. ఆయన నిరాడంబరత, దేశం పట్ల అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని విజయ్‌ఘాట్ వద్ద శాస్త్రి సమాధికి నివాళులర్పించారు. 'జై జవాన్.. జై కిసాన్' నినాదంతో సైనికులు, రైతుల్లో కొత్త స్ఫూర్తి నింపిన గొప్ప నాయకుడని కొనియాడారు. బయటకు ఎంతో నిరాడంబరంగా కనిపించినా.. సంకల్పంలో మాత్రం లాల్ బహదూర్ శాస్త్రి రాతిలా దృఢంగా ఉండేవారని మోదీ గుర్తుచేశారు. రైతులు, సైనికుల సహకారంతో దేశం విజయాలు సాధించేందుకు శాస్త్రి చూపిన మార్గం చిరస్మరణీయమని అన్నారు.

గాంధీ జయంతి వేళ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై
బండి సంజయ్ ఫైర్

మొదటిపేజీ తరువాయి

గాంధీజీ సత్యం, ధర్మం, న్యాయంతో కూడిన సనాతన ధర్మాన్ని పాటించారని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్, వారసత్వ రాజకీయాలు, అవినీతి, హిందూత్వ వ్యతిరేకత విధానాలతో నడిచే "ఇటలీ నేషనల్ కాంగ్రెస్" అని, దీనిని నడిపిస్తున్నది "డూప్లికేట్ గాంధీ కుటుంబం" అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే హిందూ సమాజాన్ని విభజించే కుట్రలు చేస్తోందని విమర్శించారు. మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కూడా బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమై గాంధీ, అంబేద్కర్ వంటి జాతీయ నేతల జయంతి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఓటమి అనంతరం ప్రజా జీవితానికి దూరమైన కేసీఆర్, ప్రపంచంలోనే అత్యంత అహంకారపూరిత నాయకుడని దుయ్యబట్టారు. గాంధీ కలలు కన్న రామరాజ్యం, స్వచ్ఛ భారత్ వంటి ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం నెరవేరుస్తోందని, గాంధీకి నిజమైన వారసులు తామేనని ఆయన స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికను ప్రస్తావిస్తూ, ఈ ఎన్నిక రావడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని సంజయ్ ఆరోపించారు. ఆ నియోజకవర్గంలోని 2 లక్షల మంది హిందూ ఓటర్లను విస్మరించి, కేవలం 32,000 ముస్లిం ఓట్లపైనే కాంగ్రెస్ ఆశలు పెట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసినా ప్రజలు వారిని తిరస్కరిస్తారని, ఖైరతాబాద్‌లో హిందూ ఓటర్లను ఏకం చేసి బీజేపీని గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. "డబుల్ ఇంజిన్" సర్కారుతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆయన పునరుద్ఘాటించారు.

రేవంత్, కేటీఆర్ ఆస్తులపై విచారణ జరపాలి:

మొదటిపేజీ తరువాయి

ఎంపీ రఘునందన్ రావు డిమాండ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలోని నేతలు దొంగలేనని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్ తమ ఆస్తులపై విచారణ కోరుతూ సోమవారం లోగా హైకోర్టుకు లేఖ రాయాలని రఘునందన్ సవాల్ విసిరారు. ఒకవేళ వారు స్పందించకపోతే, తానే స్వయంగా హైకోర్టుకు లేఖ రాస్తానని స్పష్టం చేశారు. అవసరమైతే ముగ్గురం కలిసి సిట్టింగ్ జడ్జికి విచారణ కోసం విజ్ఞప్తి చేద్దామని, తన ఆస్తులపైనా విచారణకు తాను సిద్ధమేనని ప్రకటించారు. ఇటీవల సిరిసిల్ల సభలో కేటీఆర్ ఆస్తుల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలు చేయగా, దానికి ప్రతిగా తమ ఇద్దరి కుటుంబాల ఆస్తులపైనా న్యాయ విచారణ జరిపించాలని కేటీఆర్ సవాల్ చేశారు. ఈ సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో ఇప్పుడు బీజేపీ కూడా ఈ అంశాన్ని తెరపైకి తేవడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు: మంత్రి కోమటిరెడ్డి హామీ

మొదటిపేజీ తరువాయి

సింగరేణి బొగ్గు లింకేజీ, నైనీ బ్లాక్ సమస్యలను సత్వరమే పరిష్కరించి, బొగ్గు సరఫరాను పునరుద్ధరించేలా ప్రత్యేక దృష్టి సారించమ న్నారు. నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి ద్వారా నియోజకవర్గానికి 5,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొనడంపై ప్రతిపక్షాలు రాజకీయానందం వ్యక్తం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధిస్తారని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానకర్తలు గ్రామ పాలనాధికారులే..!

- డిమాండ్ ల పరిష్కారానికి కృషి -జీపీవోల ప్రథమ మహాసభలో నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానకర్తలు గ్రామ పాలనాధికారులేనని డీసీసీ మాజీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారిదే కీలక పాత్ర అని ఆమె వివరించారు. గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ, సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో నిర్వహించిన ప్రథమ మహాసభకు డీసీసీ మాజీ అధ్యక్షురాలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించి వీఆర్వో వ్యవస్థను నాశనం చేసిందన్నారు. వాళ్లు చేసే భూ అక్రమాలు వెలుగులోకి రావద్దని ఉద్దేశంతోనే వీఆర్వో వ్యవస్థను తొలగించారన్నారు. రానున్న రోజుల్లోనూ వారిని మరింత ప్రోత్సహించేలా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు కొన్ని డిమాండ్లను నిర్మలా జగ్గారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. తప్పకుండా ఈ డిమాండ్లను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానని ఆమె హామీ ఇచ్చారు. వాటి పరిష్కారం కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జీపీవోల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మల్లారం అర్జున్, విజయ్, రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎం. చిరంజీవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పృథ్వి రాజ్, జిపివో ల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి సుజాత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన సంతోష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

జహీరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను రాయిపల్లి (డి) గ్రామంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పుష్పమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, సేవదళ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యం, శాంతి, స్వచ్ఛత సిద్ధాంతాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు గాంధీ జయంతిని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. నాటిన మొక్కను సంరక్షించాలని, అప్పుడే మనకు స్వచ్ఛమైన గాలీ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వనిత వాణి, ఫీల్డ్ అసిస్టెంట్ అనంతరామ్, పెంటయ్య, అలక్స్ జెండర్, విఠల్ రెడ్డి, కల్లు రాజు, వేణు గోపాల్ రెడ్డి, లక్మణ్, సంజీవ్, నాగరాజు, గొల్ల మోహన్, అంగన్వాడీ టీచర్లు మల్లమ్మ, మాణెమ్మ, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

కాశీపూర్ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

కంది మండల పరిధిలోని కాశీపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ గౌడ్ ఉప సర్పంచ్ దేవేందర్ ఆధ్వర్యంలో పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంజీవులు శైలజ కుమార్ నాగరాజ్ ఎండి అజ్గర్ గ్రామ కార్యదర్శి ,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి వేడుకల్లో పలు కార్యక్రమాలు

పటాన్ చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా తొలగించిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని గాంధీ జయంతి సందర్భంగా రామచంద్రపురం జిల్లా పరిషత్ పాఠశాల వద్ద మహాత్మా గాంధీ విగ్రహ పునఃప్రతిష్ఠ, ఆవిష్కరించిన శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, తెలంగాణ తెలంగాణ శాసనమండలి మాజీ ప్రోటెం చైర్మన్ వి.భూపాల్ రెడ్డి, ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య , మాజీ గ్రంథాలయ డైరెక్టర్ కుమార్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐలేష్ ముఖ్య నాయకులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొననున్నారు. అనంతరం రామచంద్రపురం పార్క్, మాక్ సొసైటీ కాలనీ, ఎల్ఐజి కాలనీ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రపంచానికి చాటిన ఆశయాలను స్మరించుకుంటూ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఐలేష్ పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

కంది మండల పరిధిలోని జుల్కల్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ జుబేర్ ఆధ్వర్యంలో పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహ్మద్ జుబేర్ మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం, మహా రక్తదాన శిబిరం

ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :

పట్టణంలోని బాలాజీ అనురాధ హాస్పిటల్‌లో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, దివంగత మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి జయంతి సందర్భంగా బాలాజీ అనురాధ హాస్పిటల్ మరియు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం, మహా రక్తదాన శిబిరంలో లి శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు, చూపిన ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే తన తండ్రి, దివంగత మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి జయంతి సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించడం సంతోషకరమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు, వైద్య సలహాలు అందించడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో ఉండేందుకు రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సామాజిక మాధ్యమాల్లో సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు బాలాజీ అనురాధ హాస్పిటల్ డాక్టర్ శ్రీదర్, డాక్టర్ పట్లోళ్ల అనురాగ్ రెడ్డి, వైద్యులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రక్తదాతలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళి

గాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయం

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధన కోసం మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహ మార్గాలను అనుసరించి ప్రజలను ఏకతాటిపైకి తీసుకు వచ్చారని అన్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి మహాత్మా గాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆహ్వానం

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లాలోని ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామ ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం దత్తగిరి మహారాజ్ ఆశ్రమం లో శని అమావాస్య సందర్భంగా శ్రీ జ్యేష్టాదేవి సహిత శనైశ్చరులకు తైలాభిషేకం, యజ్ఞం లో పాల్గొనాలని ఆశ్రమ నిర్వాహకులు శ్రీ వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, శ్రీ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహని హైదరాబాద్ లోని తన నివాసంలో కలసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్ , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంరెడ్డి గార్లు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల సమస్యలపై వినతి..!

-ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లు మంజూరు చేయాలి -జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి డిమాండ్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

గాంధీ జయంతి సందర్భంగా జాతీయ జర్నలిస్టుల డిమాండ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రాంగణంలో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. మీడియా రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా విధాన సిఫారసులు చేసేందుకు సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, మీడియా సిబ్బంది, వార్తా సంస్థలను దాడులు, బెదిరింపులు, అణచివేత నుంచి రక్షించేందుకు ప్రత్యేక కేంద్ర చట్టం తీసుకురావాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన 1955, 1958 చట్టాల నిబంధనలను పునరుద్ధరించి ఉద్యోగ భద్రత, పని గంటల పరిమితి, వివాదాల పరిష్కారం, ఉద్యోగం నుంచి తొలగించినప్పుడు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ఉద్యోగులకు పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు అందించేందుకు కొత్త వేతన బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో అక్రిడిటేషన్ కార్డులు అందని అర్హులైన జర్నలిస్టులందరికీ కార్డులు జారీ చేయాలని ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు.జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వాలు స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర నాయకుడు జోగిపేట యాదగిరి, వెంకటరెడ్డి, సంఘం జిల్లా కోశాధికారి అన్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, శ్రీనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విల్సన్, ఉలవల రాజు, అంజయ్య, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, సుమన్, చిన్న మధ్యతరహా పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు సిద్ధిక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చవాన్, కోశాధికారి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు నజీర్, సీనియర్ జర్నలిస్టు మధుసూదనాచారి, రథసారథి సీఈవో సంతోష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు విజయరాజు, పరంజ్యోతి, నాగరాజుగౌడ్, ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్, ఇతర నేతలు పవన్ ,సంతోష్, సత్యం, సాక్ష్యం శ్రీనివాస్, నవీన్, పటాన్ చెరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పత్తి నరసింహ ప్రధాన కార్యదర్శి యాదగిరి, బొల్లారం నాయుడు, రాజు నాయక్ లు పాల్గొన్నారు.

ఘనంగా గంధం ఊరేగింపు కార్యక్రమం

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ఇర్ఫాని దర్గా 24వ ఉర్సు ఉత్సవాలు ఉమర్ బిన్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని పాత జైలు వద్ద ఉన్న జమియా మసీదు నుంచి గంధం ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణ పురవీధుల మీదుగా ఊరేగింపుగా వెళ్లి పట్టణ శివారులోని ఇఫ్ అని దర్గా వరకు కొనసాగింది. అనంతరం అఖిలభారత కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తమ ఇర్ఫాన్ సేవా పురస్కారాలను మునిసిపల్ చైర్మన్లు మహమ్మద్ యూనుస్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ, అహ్మద్ లకు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

గాంధీ జయంతిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

మునిపల్లి, తెలంగాణ మంజీరా న్యూస్ :

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బొడిశెట్టిపల్లి గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు పిల్లోడి సతీష్, ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్, లింగంపల్లి మక్సుద్ పటేల్, కయ్యుం పటేల్ లు కలిసి గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొట్టిగారి మల్లేశ్వరి సంగన్న ఉపసర్పంచ్ కుమ్మరి బస్వరాజ్ పంచాయతీ సెక్రెటరీ శ్వేత గ్రామ జిపియో చాపల రాజు వార్డు సభ్యులు సునీత, సంగమేశ్వర్, శ్యామమ్మ, శ్రీకాంత్, అనంత్ రాజ్, కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మల్లేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న స్మార్ట్రేషన్ కార్డులను గ్రామ ప్రజలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

జాతిపిత - మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని, అహింసా సిద్ధాంతానికి ఆయన మార్గదర్శకులని పేర్కొన్నారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింస, శాంతి, సామరస్య సూత్రాలు నేటి తరానికి కూడా మార్గదర్శకాలుగా నిలిచాయని అన్నారు. మనమంతా గాంధీజీ సిద్ధాంతాలను ఆచరిస్తే సమాజంలో శాంతి, ఐకమత్యం మరింత బలపడుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్ఐ.లు సురేష్ నాయక్, డానియెల్, రాజశేఖర్ రెడ్డి, వివిధ విభాగాలకు చెందిన డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి నివాళులర్పించిన టీఆర్ఎస్ నాయకులు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి టిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ కలబ్గూర్ దయాకర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్లమెంట్ ఇంచార్జీ ఎం. శ్రీనివాస్ రెడ్డి అతిథిగా విచ్చేసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణ గుప్తా, గోపాల్ రెడ్డి, వాజిద్, మనోజ్ రెడ్డి, రజనీకాంత్, రాహుల్ యాదవ్, అనుప్ రెడ్డి, సాయికాంత్ గౌడ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి పండ్లు, నిత్యావసర సరుకులు పంపిణి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

సేవాదళ్ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు జితేందర్, తూర్పు జయప్రకాశ్ రెడ్డి, నిర్మల జగ్గారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కరణం సందీప్ ఆధ్వర్యంలో సేవాదళ్ కమిటీ నాయకులతో గాంధీ జయంతి సందర్భంగా వృద్ధాశ్రమం లో నిత్యవసర సరుకులు,ల పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమశీ లో జిల్లా అధ్యక్షులు కరణం సందీప్ మాట్లాడుతూ ముందు ముందు సేవాదళ్ ఆధ్వర్యంలో లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఇలాంటి కార్యక్రమాలు చెయ్యడానికి సహకరించిన తూర్పు జయప్రకాశ్ రెడ్డి, నిర్మల జగ్గారెడ్డిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ అందరికి గాంధీ జయంతి శుభాకాంక్షలు చెప్పండం జరిగింది. ఈ కార్యక్రమనికి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కరణం సందీప్, సంగారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్, కొండాపూర్ మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్, సదశివాపేట మండల అధ్యక్షులు నర్సింలు, వివిధ మండలలా సేవాదళ్ నాయకులు పాలొగొన్నారు.

రాజకీయాల్లో 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు -అభినందనలు తెలిపిన హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ

మంథని ప్రతినిధి, అక్టోబర్ 02: తెలంగాణ మంజీరా

మంథని నియోజకవర్గ రాజకీయాల్లో ప్రవేశించి 29 ఏండ్లకే మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికయినప్పటి నుండి నేటికీ 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు మంథని మాజీ ఉపసర్పంచ్, హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ, విజేత దంపతులు అభినందనలు తెలిపి, శాలువాతో ఘనంగా సత్కరించారు. 1999లో అజాత శత్రువు, మాజీ స్పీకర్ స్వర్గీయ డి. శ్రీపాద రావు మరణాంతరం రాజకీయ రంగ ప్రవేశం చేసిన శ్రీధర్ బాబు 29 ఏండ్లకే 1999 సెప్టెంబర్ 18వ తేదీన జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అక్టోబర్ 6వ తేదీన వెలువడిన ఎన్నికల ఫలితాల్లో సమీప టిడిపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చందుపట్ల రాంరెడ్డి పై 15 వేలకు పైగా ఓట్ల మెజారిటీ తో మొదటి సారి విజయం సాధించారని వారు కొనియాడారు.అప్పటి నుండి తన 56 ఏండ్లలో 5 మార్లు మంథని ఎమ్మెల్యేగా రెండు మార్లు రాష్ట్ర మంత్రిగా పదవీ భాద్యతలు చేపట్టారని, ఈ మేరకు తన రాజకీయ జీవితంలోకి అడుగిడీ, మొదటిసారి పొందిన చారిత్రక విజయానికి అక్టోబర్ 6వ తేదీకి విజయవంతంగా 27 ఏండ్లు పూర్తి అవుతున్న సందర్భంగా వారికి అభినందనలు తెలిపి, శాలువా తో సత్కరించమన్నారు.

6న నర్సాపూర్ లో ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఈనెల 6న నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో జరగనున్న ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరు కావాలని ముదిరాజ్ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

డి.ఏల విడుదల పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు జావీద్ అలీ, ప్రధాన కార్యదర్శి రవి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పెండింగ్ డి.ఏల విడుదల కోసం నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం రెండు డి.ఏలను విడుదల చేస్తూ తీర్మానం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. టీఎన్జీవోస్, యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి, జావీద్ అలీ, ప్రధాన కార్యదర్శి రవిలు మాట్లాడుతూ ఉద్యోగ సంఘాల జేఏసీ కి ఇచ్చిన హామీ మేరకు రెండు డి.ఏలను ప్రకటించిన ప్రభుత్వం, మిగిలిన పెండింగ్ సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా పి ఆర్ సి రిపోర్టును తెప్పించుకుని 51శాతం ఫిట్మెంట్ తో నూతన పే స్కేళ్లు అమలు చేయాలని, మిగిలిన పెండింగ్ డి.ఏలను విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, సిపిఎస్, రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, హెల్త్ కార్డుల అమలులో సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఇంద్రకరణ్ లో ఘనంగా గాంధీ జయంతి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

కంది మండల పరిధిలోని ఇంద్రకరణ్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శంకరి రాజు, ఉప సర్పంచ్ కోన్యాల శ్రావణి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శంకరి రాజు మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, రాజేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి శుభవాణి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.